లేరని మనవి చేస్తున్నాను పంచాయతీరాజ్ వ్యవస్థ అంటే పెద్ద ఉద్యమమని శ్రీమతి ఇందిరాగాంధీగారు అభివర్ణించారు. వారికి ఎంత ఫైనాన్సు అవసరమో ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ఆంధ్ర దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థద్వారా చాలా ముందుకు పోతున్నామని చెప్పడానికి గర్వ పడుతున్నాను. మంచినీళ్ల సదుపాయంలో గత 10 సంవత్సరాలుగా చేయనిది గత రెండు సంవత్సరాలలో చేసామని మనవి చేస్తున్నాను. మేము వేసుకొంటున్న పథకం ప్రకారం ప్రతి ప్రణాళిక పూర్తి అయ్యేసరికి ప్రతి గ్రామానికి మంచినీళ్ల సదుపాయం కలుగుతుంది. ఈ రెండు సంవత్సరాలలో 5 కోట్ల పైచిలుకు డబ్బు ఇచ్చి మంచినీటి పథకాన్ని ముందుకు తీసికొని పోతున్నాము. మీరు ఇటువంటి రివల్యూషన్ ఛేంజెస్ బిల్లులో తీసుకొని వస్తున్నారు ఏ విధంగా సాధ్యం అవుతుందని ఢిల్లీలోని మంత్రులు అడిగితే దీన్నిపైన విశ్వాసం ఉన్న ముఖ్యమంత్రిగారు ఉండడమే దీనికి కారణమని చెప్పాను. రక్తపాతంలేని విప్లవ బీజాలునాటే మార్గాలు ఈ యాక్టుద్వారా ప్రజానీకానికి కలుగుతుందని చెప్పక తప్పదు. దీనిలో చాలా అవకాశాలు కల్పించాము. ఈ యాక్టును కేవలం వ్రాసుకున్నంత మాత్రాన జరిగిపోతుందనే నమ్మకం లేదు. దీని స్పిరిట్‌ను అర్థం చేసుకునే విధంగా చూడాలి.

ఈ వేళ మనం డెరీ సిస్టమ్ గురించి అనేక యాక్టులు చేసాము. ఇది యెంతవరకు అమలు అవుతోందని చూస్తే బాగా చదువుకున్న వారు దీనిని అమలు పెట్టడానికి వీలులేకుండా పోతోంది. అందుచేత దీనిని ప్రజాభిప్రాయాన్ని తీసుకొని ప్రజలను భాగస్వాములుగా చేయాలనే ఉద్దేశ్యంతోనే మనము యీ ప్రజాస్వామ్యానికి పునాది, యీ గ్రామాభివృద్ధికి పునాది, యీ గ్రామ రాజ్యానికి పునాది వేశ పంచాయితీరాజ్ వ్యవస్థలో యీ క్రొత్త మార్పులు తీసుకు వచ్చి దీనిలో డైరెక్టు యెన్నిక పెట్టాము. అంతే కాకుండా దీనిలో ఒక పెద్ద మార్పు తీసుకురావడం జరిగింది. గ్రామసభ యేర్పాటు మన యాక్టులోకూడా ఉండి, కాని మనము యీ బిల్లులో పెట్టుకున్నది గ్రామ సభ తప్పనిసరిగా రెండుసార్లు మీట్ కావాలి అని అన్నాము. రెండుసార్లు తప్పనిసరిగా మీట్ అయితే ప్రజలలో యెంత మార్పు వస్తుందో, ప్రజా పరిపాలనలో ప్రజలు యెంత భాగస్వాములు అవుతారో దీని వల్ల స్పష్టంగా తెలుస్తుంది. ఈ విధంగా మన పంచాయితీలో యీ డైరెక్ట్ ఎలక్షన్ పెట్టడానికి కొంచెం ధైర్యంగా ముందుకు పోయాము. అంతే కాకుండా చెరమ్‌మన్ గురించి మన రంగదాస్‌గారు చెప్పారు, మన ముఖ్యమంత్రిగారు వ్రాసింది దీనికి వ్యతిరేకం అని. ముఖ్యమంత్రిగారు వ్రాసినవిమాత్రం దీనిలో అన్నీ అమలు అయినాయని చెబుతున్నాను.

(శ్రీ) జె. వెంగళరావు:—నేను వ్రాసిన దానికి వ్యతిరేకం సమితి వచ్చింది కనుక జిల్లా పరిషత్తు కూడా మారింది.

(శ్రీ) ఎల్. లక్ష్మణ్ దాస్:—అందుచేత సమితిలో ఒక నూతనమైన నాయకత్వం తాలూకాలో పుట్టించాలి. అక్కడ ఉన్న ప్రజానీకం అంతా ఎన్నుకునే విధంగా ప్రెసిడెంటును పెట్టునున్నాము. అంతేకాకుండా కో చెరమ్‌మెన్ తాలూకా

10-40 a.m.

సమితి ఒకటి చేయాలని యీ రెండు ఆఫీసులు కూడా ఒక చోటనే ఉండాలని యీ వేళ తాలూకా ఆఫీసును దీనికి యెవరు పెద్ద, యేమి జరుగుతుందో ప్రపంచానికి తెలయని విధంగా జరుగుతోంది. యీ మార్పుల్ల గ్రామసీమల అభివృద్ధే కాదు ఎడ్మినిస్ట్రేషన్‌లో విపరీతమైన మార్పులు దీనిలో వచ్చి సామాన్యమైన ప్రజానీకానికి సన్నిహిత సంబంధం యేర్పడడానికి యీ కార్యక్రమాలు రూపొందించటానికి అవకాశం ఉంది. రంగదాస్‌గారు కూడా అపోజిషన్‌లో ఉండి మాట్లాడాలని మాట్లాడారు కాని నిజంగా జాయింట్ సెలెక్ట్ కమిటీలో యెన్నో సలహాలు యిచ్చారు. దీనికి దోహదం చేసారు. అందుచేత దీనిని సిన్సియర్‌గా తీసుకోవలసిన సమస్య. ఈనాడు పంచాయతీరాజ్ వ్యవస్థ భారతదేశంలో మొట్టమొదటసారి యిది ప్రథమ స్థానం ఆక్రమించుకొనే అదృష్టం మనకు కల్గిందని చెప్పక తప్పదు. అందుచేత యింకా దీని మీద పరిపాలనా విధానం యే విధంగా ఉండాలి. వారిని చెకప్ చేయడం యెట్లా? మరి సర్పంచ్‌లను రిమూవ్ చేయడంలో వారి పైన పనిష్‌మెంట్ యేమిటి? కేవలం చిన్న పనికి పెద్ద పనికి ఒక రిమూవల్ ప్రధానంగా పెట్టుకొంటె చాలా చిక్కులు వస్తాయనే ఉద్దేశ్యంతో చిన్న పనిష్‌మెంటు వారు యెవరు యేమీ అనుకోకుండా ఉంటే సస్పెన్షన్ అనేది మూడు మాసాలు అన్నంత మాత్రాన మూడు మాసాలలో యెవరు సస్పెండ్ చేశారు. సైకలాజికల్ భయం క్రియేట్ చేయాలి, ఈవేళ పిటింగులు పెట్టకపోతే వెంటనే దానిని రిమూవ్ చేసి ఆయనను బయటకు పంపించి వేయాలని పెట్టుకున్నప్పటికి నేను యీ పని చేయాలి నాకు యిచ్చిన బాధ్యత నేను నెరవేర్చాలి అనే ఉద్దేశ్యంతో ఒక కాషన్ యివ్వాలనే ఉద్దేశ్యంతో ఒక చిన్న పనిష్‌మెంట్‌లాంటిది యిక్కడనే కాదు కొన్ని రాష్ట్రాలలో చూసిన తర్వాతనే దీనిని ప్రవేశపెట్టాము. నేను మద్రాసు రాష్ట్రం వారిని అడిగితే 3,4 సంవత్సరాలలో కూడా మేము సస్పెండ్ చేసిన కేసులు 3, 4 అని చెప్పారు. కాని ఆ సస్పెన్షన్ కేసు వల్ల చాలా ఎలర్టుగా, జాగ్రత్తగా ఉంటారు. ఈనాడు రిమూవ్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉన్నా అంత సులువైనవి కాదు. దానికి హైకోర్టులు ఉన్నాయి, స్టేలు ఉన్నాయి. దీనివల్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా 3 సంవత్సరాలు 4 సంవత్సరాలు తమ పరిపాలన చేసుకొనే అవకాశాలు ఉన్నాయి. అందుచేతనే సస్పెన్షన్ అనేది చాలా పెద్ది కనెవెన్షన్ దీనివల్ల తప్పు యేమీ లేదు దీనివల్ల యెవరిని న్యూనతపరుస్తున్నానని కాని, తక్కువగా చూస్తున్నానని కాదు. సర్పంచ్‌లకు చాల గౌరవం యివ్వవలసిన పని యెంతైనా ఉంది. వారికి తగిన ప్రోత్సాహం, తోడ్పాటు యివ్వాలి. వారు యెక్కడికైనా కలెక్టరు దగ్గరకు వెళ్లినా, యే ఉద్యోగస్థులు దగ్గరకు వెళ్లినా వారికి సరియైన గౌరవం యిచ్చి పంపారు చెప్పింది వినడానికి ప్రయత్నం చేయాలి తప్ప మధ్యాహ్నం రా, రేపు రా అనేటటువంటిది లేకుండా కట్టుదిట్టమైన కార్యక్రమాలు చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందని మనవి చేస్తున్నాను. రెండవది జిల్లా పరిషత్తులకు డైరెక్టు ఎలక్షన్ పెట్టలేదని మిత్రులు చెప్పారు. మనము సమితి డైరెక్టు ఎలక్షన్ పెట్టుకున్నాము, పంచాయితీలకు డైరెక్టు ఎలక్షన్ పెట్టుకున్నాము. తర్వాత యెవరు జిల్లా పరిషత్తులను యెన్నుకుంటున్నారంటే లక్షమందితో ఎన్నుకోబడ్డ సమితి ప్రెసిడెంటు, లక్షమందితో ఎన్నుకోబడిన శాసన సభ్యులు కలిసి

జిల్లాపరిషత్తు అధ్యక్షుని యెన్నుకుంటున్నారు. పెద్దమనుష్యులతో ఎన్నుకోబడేవారు వారి పలుకుబడికి లొంగిపోతారనేది నేను నమ్మను. అందుచేత ఎక్సపర్ మెంటల్ గా యీ రెండు పీరియడ్స్ చూద్దాము. మన ముఖ్యమంత్రిగారు యెక్కడో స్టేటు మెంటు యిస్తూ అవసరం వస్తే దీనిని కూడా పొడిగించవచ్చునని అన్నారు. యీ రెవల్యూషనరీ చేంజెస్ యీ రెండు ఫాడిస్‌లో తీసుకువచ్చినందుకు బ్రహ్మాండమైన అభినందనాలు అనుకుంటే అది కూడా దీనిని ఎక్స్‌పర్మెంట్ చేసిన తరువాత చూడవచ్చును. అందుచేత మనము తొందరపడి చేయకూడదని మనవిచేస్తున్నాను. దీనిలో పనిచేసే ఉద్యోగస్తులు కూడా ఉన్నారు. ఈ వేళ మన ముఖ్యమంత్రిగారు ఐ.డి.వోస్ 19 సంవత్సరాలు అట్లాగే ఉండే వారిని గవర్నమెంటు సర్వీసు క్రిందకు తీసుకోవడం జరిగింది. ఒక మినిస్టీరియల్ సర్వీసెస్‌లో తమ మిగిలిన వారందరిని గవర్నమెంటు సర్వీసులోకి తీసుకోవడం జరిగింది. సెపరేట్ కేడర్ పెట్టుకొని వారికి ప్రోత్సాహం యిచ్చి కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రభుత్వం పూనుకుంది. అంతేకాకుండా రెవెన్యూ డిపార్టుమెంటు నుంచి వచ్చిన వారు యే దో ప్లెజర్ ట్రిప్‌గా 4 రోజులు కూర్చుని చురల తమ డిపార్టుమెంటుకు వెళ్లిపోతున్నారని. అందువలన రెవెన్యూ డిపార్టుమెంటువారు దీనిలో ఉంచ కూడదని సెపరేట్ కేడర్‌ను తీసుకొని దానిలో ఉన్నవారికే పెంచు ప్రమోషన్స్ కల్పించడానికి యిప్పటికే చాలావరకు జరిగాయి. రేపు కో ఆపరేషన్ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత యెవరికి యెన్ని అనుమానాలు ఉన్నా రేపు ప్రొద్దున శాసనం అయి దానిద్వారా యెన్నికలు అయిన తర్వాత ఒక బ్రహ్మాండమైన మార్పు వస్తుంది. అందుచేత ప్రజలకు పంచాయతీరాజ్ మీద యెంత విశ్వాసం ఉందో నవంబరు 1 వ తేదీ నుంచి 19 వ తేదీవరకు యేర్పాటు చేసిన సభలలో ప్రజలు ముందుకు వచ్చారంటే తమ కార్యక్రమాలు అభివృద్ధికి ఒక నూతనమైన శాసనం వస్తుందనే ధైర్యంతో రాత్రి రెండు గంటలవరకు మీటింగులు జరుపుతున్న సంగతి కూడా మనకు తెలుసు. ఆ 19 రోజులలో దేవలపు మెంటు కార్యక్రమం జరిగింది; మనకు తెలుసు. 28 సంవత్సరాలలో జరగని కార్యక్రమం యీ 19 రోజులలో యెన్నో చేసారు. అంతే కాకుండా 28 కోట్ల రూపాయలు పేద ప్రజానీకానికి బ్యాంకుల ద్వారా పంచాయితీ వ్యవస్థ యివ్వగలిగిందంటే సంతోషకరమైన విషయం. ఈ విధంగా మనము యీ పంచాయితీ వ్యవస్థను యీ అవకాశాన్ని మనము తీసుకొని దీని దేవలపు మెంటు ముందుకు తీసుకుపోతామా అనే విషయంలో యెవరు అనుమానపడవలసిన పని లేదు మన ముఖ్యమంత్రి వెంగళరావుగారి నాయకత్వంలో పంచాయితీ రాజ్ వ్యవస్థ భారతదేశంలో అన్నింటికంటె ప్రథమ స్థానంలో ఉండనే విషయం అతిశయోక్తి కాదని మనవి చేస్తున్నాను. అందుచేత దీనికి వెనుకకు తిరిగివెళ్లడం అనేదిలేదు. ఈ జగన్నాథ రథాన్ని అడ్డేవారు యెవరూ లేరు. ఆ రథం అందరూ కలసి లాగుతుంటాము. ప్రజల మన్ననలను పొంది, ప్రజల ఆలోచనలు దీని మీద పడి దీనిద్వారా గ్రామాలలో అభివృద్ధి చేసుకోవాలనే తలంపు ప్రజలలో కలిగిననాడు ఈ పంచాయితీ వ్యవస్థ కేవలం ఆర్థికంగా కాకుండా గ్రామాలు అభివృద్ధి చెందడమే కాకుండా గ్రామసీమలలో ఆర్థిక రాజకీయ చైతన్యానికికూడ

ఎంతో దోహదం చేస్తుందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. చేపల విషయంలో చేపల పట్టుకొనే వారి విషయంలో నేను ఫిషరిస్ మంత్రిగారితో మాట్లాడాను. ఎక్కడైనా పంచాయితీలో ఫిషరీస్ కోపరేటివు సొసైటీ ఉంటే దాన్ని మూడేళ్ల ఏవరేజి కింద తీసుకుని వాళ్ళకే లీజుకు ఇవ్వాలని మేము ఇంస్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. ఈ వృత్తిలో బ్రతుకుతున్న వాళ్లు ఉంటే వాళ్ళను విడిచిపెట్టి ఎవరికో బయటివారికి ఆక్షన్ చేయడానికి కాదు ఇది. కాని పెస్టు గోదావరిలో కొన్ని ఇన్‌స్టెన్సెస్ నాకు వచ్చాయి. ఎవరో ఒక సంఘం పెట్టుకుని ఆ పేరుతో ఎక్కడో కూర్చుని ఉంటారు. ఆ మధ్య ఈ కోపరేటివ్ తీసేయాలి అన్నప్పుడు ఎందుకు అని నేను కలక్టరును అడిగితే వారు ఇది బోగస్ సొసైటీ అందుకు అని చెప్పారు. నిజంగా కష్టపడి పనిచేసుకునే వారు అన్నప్పుడు తప్పకుండా అక్కడఉన్న సామాన్య ప్రజానీకం యొక్క ఆర్థిక సాంఘిక రాజకీయ అభివృద్ధికి తోడ్పడడానికి పూనుకుంటున్న పంచాయితి అక్కడ ఉన్న బీద ప్రజానీకానికి అన్యాయం చేయాలని కాని వారికి ఇవ్వకుండా ఎవరికో పెద్దవారికి వేలం క్రింద ఇవ్వాలనే ఉద్దేశం లేదని గట్టిగా చెబుతున్నాను. తప్పకుండా గ్రామసీమలకు కావలసిన సదుపాయాలు ఉండాలి. పోరంబోకులలో చెట్లు నాటుకోవడానికి కాకుండా అక్కడ స్కూలు పెట్టుకుంటే ఆటస్థలం కావాలి. గాంధీగారు చెప్పినట్లు పంచాయితీకి ఒక థియేటరు ఉండాలి. పిల్లల చదువులకు ఆటలకు స్థలాలు ఉండాలి. ఇవన్నీ కేటాయించిన తర్వాతనే మిగిలిన స్థలాలు ఇతరులకు ఇవ్వాలనేది కూడా దీంట్లో అమలుపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ సమాచారం మాకు తెలుసు. బిల్లులో లేకపోయినా నేను చెబుతున్నాను. స్పిరిట్ అర్థం చేసుకోవాలి. బిల్లు పాసు అయిన తర్వాత దీంట్లో ఉన్న స్పిరిటు బాగా అర్థం అవుతుంది, ఒక నాయకత్వాన్ని సృష్టిస్తున్నాము. ఇండైరక్టు ఎన్నికలలో తగాదాలు వచ్చాయి. ఈ బిలుపై జగజీవనరామ్‌గారు చాలా సంతోషం వెలిబుచ్చారు. గ్రామాలలో ఈ మూడు ఒక ప్రక్క నాలుగు ఒక ప్రక్క శాశ్వతంగా ఉండకుండా డైరెక్టు ఎన్నిక పెట్టడంవలన తాను స్వేచ్ఛగా తన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోటానికి అవకాశం ఉంటుంది. ఇది చాలా ఉత్తమమైన పని చేశారు అని చెప్పి అభినందించారు. మనం తీసుకువచ్చిన ఈ బిల్లు గురించి గౌరవసభ్యులు జాయింట్ సెలక్టు కమిటీలో ఉన్న సభ్యులందరికీ ఇది తెలుసు. నేను ప్రత్యేకంగా సభ్యులందరికీ అభినందనలు అర్పిస్తున్నాను. ప్రతి ఒక్కరూ కూడా ఈ పంచాయితీ వ్యవస్థను అభివృద్ధిచేయాలనే ఆకాంక్ష చూపించారు. సభలో ఉన్న సభ్యులందరూ కూడా ఈ దేశంలో ఉన్న పేద ప్రజానీకం గ్రామసీమలలో ఉన్న నూటికి 80 మందిపట్ల ఆదరం అభిమానం చూపించడం ఒక ప్రత్యేకత అని చెప్పకతప్పదు కొన్ని రాష్ట్రాలలో పంచాయతీలు చాలా ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి ఒరిస్సాలో అత్యవసర వస్తువులు అన్నీ పంచాయితీ సూపర్ విజన్ క్రింద జరుగుతున్నాయి. కొన్ని ప్రదేశాలు నాకు చూపించారు. ఆ గ్రామానికి అత్యవసర వస్తువులు చేర్చడానికి తగిన వాతావరణం సృష్టించారు. తిరుపురలో బ్రాకూర్యారుమెంటు కూడా పంచాయితీలకు ఇచ్చారు. ఆ గ్రామానికి ఎంత ధాన్యం వెళ్లాలి అనేదే ప్రభుత్వ నిర్ణయం తప్ప ఎవరెవరు ఎంత ఇవ్వాలి

అనేది పంచాయితీ మీద పెట్టి పంచాయితీ దానివల్ల కొంత ఇన్‌కం కూడా చూపించారు– బస్తాకు ఇన్ని రూపాయలు అని. ఆ సిస్టమ్ ఎంతవరకు జాగుంటుంది అనేది మన డిపార్టుమెంట్‌లో పరిశీలన చేయిస్తున్నాము. ఈ విధంగా గ్రామసీమలలో తమకు కావాల్సిన కార్యక్రమాలు సాగించుకోవడమే కాకుండా ఆ గ్రామానికి అన్యాయం జరగకుండా చూడవలసిన బాధ్యత పంచాయితీ సభ్యులపైన పెట్టి ఆ గ్రామానికి కావలసిన సదుపాయాలు, ఆ గ్రామానికి ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలకు సరైన సహకారం వచ్చే విధంగా అత్యవసర వస్తువుల డిస్ట్రిబ్యూషన్‌గాని ఈ ప్రొక్యూర్‌మెంటు విధానములో మార్పుగానీ తీసుకురాచ్చినట్లయితే నిజంగా రామరాజ్యం మనం సృష్టించినవారమే అవుతాము. అన్యాయం జరగకుండా చూడడమే ప్రధాన లక్ష్యంగా తీసుకోవాలి. ఇవ్వాళ ఆర్థిక విప్లవం తీసుకువచ్చాము. ఆర్థిక స్వాతంత్ర్య సమరం ప్రారంభించాము. దానికి ఎవరు నాయకత్వం వహించాలంటే గ్రామ సర్ పంచి నాయకత్వం వహించాలి. గ్రామ సీమలలో ఉన్న ప్రజానీకమే దీనికి పూనుకోవాలి. ఇంత విప్లవాత్మకమైన బిల్లును మనం ప్రవేశపెట్టుకొనడం మనకు మనమే అభినందించుకోవాలి. మహారాష్ట్రలో జిల్లాపరిషత్తు చాలా ముందుకుపోయింది. మద్రాసులో చూశాము. పంచాయితీలు కమ్యూనిటి వెల్సు పన్ను వేస్తున్నారు. నేను బెంగాలులో చూశాను. పంచాయితీలు కమ్యూనిటి వెల్సు త్రవ్వించి నీరు సప్లయి చేసి రైతుల మీద రెండు వందల రూపాయలు పన్ను వేస్తున్నారు. కాశ్మీరులో ట్రాక్టర్లు పంచాయితీలకు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా ఖమ్మం జిల్లాలో కొన్ని ట్రాక్టర్లు పంచాయితీలకు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా అందరికి ఉపయోగించే అవకాశం ఇచ్చే కార్యక్రమం పంచాయితీ ద్వారా అనేక రాష్ట్రాలలో ఏర్పాటుచేస్తున్నారు. రెండువందల రూపాయలు పన్ను కడుతున్నారే ఇది సాధ్యమా మీకు అని అడిగితే వాళ్లు హాయిగా నీళ్ళు యిస్తున్నారు, మేము రెండువేల రూపాయలు రాబడి సంపాదిస్తున్నాము ఆ ఎకరాలో, రెండువందల రూపాయలు కట్టడానికి అభ్యంతరము లేదు అన్నారు. పంచాయితీకి కూడా దానివల్ల ఎంతో ఉపయోగపడుతుంది. ఈమధ్యనే ఢిల్లీనుంచి ఆదేశం వచ్చింది– మైనర్ ఇరిగేషన్ పంచాయితీలకు ఎందుకు ఇవ్వకూడదు అని. కొన్ని రాష్ట్రాలలో ఉన్నది, మీరు కూడా పరిశీలించండి అని. మన రాష్ట్రానికి కూడా వచ్చారు. ఆ గ్రామానికి కావలసిన సదుపాయం, రైతాంగానికి కావలసిన సదుపాయాలు, వ్యవసాయ కూలీలుగాని ఇతర వృత్తులు చేసుకునేవారుగాని సరైన సదుపాయాలు కల్పించడానికి గ్రామ పంచాయితి ఒక రిపబ్లికుగా తయారుకావాలి. జవ్వారు మండితుడు సర్ పంచిని ఒక దేశానికి ఉండే ప్రధానమంత్రి పొజిషనుకు తీసుకురావాలని అన్నారు. అంతే కాక వారు పంచాయితీరాజ్ పోర్టుఫోలియోను ముఖ్యమంత్రులే నిర్వహిస్తే ఆ వ్యవస్థకు ఒక నూతనమైన శోభ వస్తుందని అన్నారు. మన రాష్ట్రమే దీనికి నిదర్శనం. ముఖ్యమంత్రిగారు దీనిమీద ఒక ప్రత్యేకమైన ఆదరం అభిమానం ఉండడంచేత వారు ఇస్తున్న సహకారంవల్లనే ఇవ్వాళ మనం ఇంత ముందుకు పోవడానికి అవకాశం కలిగిందని మనవిచేస్తున్నాను.

మహారాష్ట్ర పాట్రన్ తీసుకోండి. అక్కడ సమితి అధ్యక్షులు, చైర్మన్ విషయంలో పెద్ద రివల్యూషన్ వచ్చినది. జిల్లా కలెక్టర్ చేతులలో నుంచి తొలగించారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్. డెవలప్ మెంట్ కార్యక్రమం జిల్లా పరిషత్ ద్వారా వర్ఫాటు చేస్తున్నారు. అక్కడ నాలుగైదు కమిటీలు ఉన్నాయి. ఒక్కొక్క కమిటికి ఒక్కొక్క చైర్మన్ వున్నారు. వారికి పెహికల్స్ యిచ్చారు. ఆ చైర్మన్ తనకు సంబంధించిన కార్యక్రమాలు చేస్తున్నారు. వారికి రెమ్యూనరేషన్ నెలకు 500 రూపాయలు యిస్తున్నారు. డిసెంట్రలైజేషన్ చేస్తూ, అధికారం ఒకరి చేతిలో ఉండకుండా. అక్కడ కలెక్టరు చేతిలో ఉండకుండా చేస్తున్నారు. నేను చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్‌ను అడిగాను. ప్రజలలో సన్నిహిత సంబంధం యున్నది. ఏదో దేశానికి, ఒక ప్రాంతానికి యింత సేవ చేశాము అని చెప్పుకోడానికి వీలుగా ఉన్నదని చెప్పారు. మహారాష్ట్రలో బ్రహ్మాండమైన మార్పు తీసుకువచ్చారు. చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్‌ను వేసి కార్యక్రమం చేస్తున్నాము. పంచాయితికి పెచ్చు అధికారాలు యిచ్చి, పంచాయితి అడ్మినిస్ట్రేషన్‌లో జోక్యం చేసుకోకుండా, వాళ్లు తప్పు చేస్తే పనిష్‌మెంట్ యిస్తూ, జిల్లాలో అడ్మినిస్ట్రేషన్ జిల్లాలోనే అన్ని జరిగిపోవాలి అని, హైదరాబాద్ రాకుండా ఉండే వాతావరణాన్ని సృష్టించడానికి, ఈ బిల్లు పంచాయితి సమితికి సంబధించినదే కాకుండా అడ్మినిస్ట్రేటివ్‌కు కూడ బ్రహ్మాండమైన మార్పు తీసుకు వస్తున్నది. ఈ బిల్లు సామాన్యమైనది కాదని మనవి చేస్తున్నాను. రూల్స్ విషయంలో నారాయణరెడ్డిగారు యింకా కొంత మంది సభ్యులు చెప్పారు. నేను కూడా చూశాను. ఎప్పటికప్పుడు రూల్స్ తెస్తూ ఉండడం, కొన్ని ఆచరణ యోగ్యం కానివి వస్తున్నాయి. అందుచేత ఈ యాక్ట్ పాస్ అయిన వెంటనే ఎవరికి అర్థం కాకుండా ఉండే విధంగా కాకుండా, ఆచరణయోగ్యమైనవి, తక్కువ రూల్స్ పెట్టి గౌరవసభ్యుల ముందుకు తెస్తాము. ఆ రూల్స్ మార్చుకోవాలంటే మార్చుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో పంచాయితి వ్యవస్థకు ఒక నూతన స్వరూపాన్ని తీసుకువచ్చి, యితర రాష్ట్రాలకు ఆదర్శవంతంగా చేయాలని, అందరు సభ్యులు తోడ్పడాలని కోరుతూ యింతటితో నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వున్నారు. నేను రెండు విషయాలు వారిని క్లారిఫై చేయమని కోరుతున్నాను. సమితి అధ్యక్షుడుగా వున్నవ్యక్తి శాసనసభకు పోటీ చేయవచ్చు. శాసన సభ్యుడుగా వున్న వ్యక్తి సమితి అధ్యక్ష పదవికి, జిల్లా పరిషత్ అధ్యక్ష పదవికి, పంచాయితి సర్ పంచ్ పదవికి పోటీ చేయడానికి వీలు లేకుండా కల్పిస్తున్నారు. పోటీ చేయడానికి అవకాశం కలుగజేయడం లేదు. పోటీ చేసిన తరువాత 15 రోజులలో ఏదో పదవికి రాజీనామా చేయమని వుంటే బాగా వుండేది. పోటీ చేయడానికి అవకాశం లేకుండా బాన్ చేస్తున్నారు. దానికి ప్రభుత్వం పక్షంగా సవరణ తీసుకువచ్చి శాసనసభ్యుడు కూడా జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి, సమితి అధ్యక్ష పదవికి, సర్ పంచ్ పదవికి పోటీ చేసే అవకాశాన్ని యివ్వండి. ఇద్దరికి అవకాశం యివ్వండి. శాసనసభ్యుడికి, సమితి అధ్యక్ష పదవికి సర్ పంచ్ పదవికి

జిల్లాపరిషత్ చైర్మన్ పదవికి పోటీ చేసే అవకాశం కలుగజేయండి. అలాగే సమితి అధ్యక్షుడికి, సర్పంచ్ కి, జిల్లా పరిషత్ చైర్మన్ కు శాసనసభకు పోటీ చేసే అవకాశం ప్రసాదిస్తూ యిప్పుడు అమెండ్ మెంట్ మూవ్ చేయకపోతే శాసన సభ్యులు తీవ్రమైన ప్రమాదంలో పడతారు. అందుచేత అఫీషియల్ అమెండ్ మెంట్ తీసుకురండి. రెండవది, సర్పంచ్ ని కమిషనర్ సస్పెండ్ చేయాలనే పదం తీసివేస్తే బాగా వుంటుంది. ఒక అధికారి అనధికారిని సస్పెండ్ చేయడం బాగా వుండదు. ప్రేవ్ ఇరెగ్యులారిటీస్ చేస్తే ప్రభుత్వం తీసివేయవచ్చును. కోర్ట్ కు పోయి జైలుకు పంపించవచ్చును. కమిషనర్ కు అధికారం యిచ్చినందువల్ల ఈ సర్పంచ్ లు కమిషనర్ చుట్టూ, ఎక్జిక్యూటివ్ ఆఫీసర్స్, పంచాయత్స్ చుట్టూ తిరగవలసి వుంటుంది. కనుక యీ రెండూ ఆఫిషియల్ అమెండ్ మెంట్ మూవ్ చేయమని కోరుతున్నాను.

(శ్రీ జె. వెంగళరావు :—ఒక దానికి ఒప్పుకుంటాను. శాసనసభ్యుడిగా వున్న వారు సమితి మొదలైన వాటి అధ్యక్షులుగా పోటీ చేయడానికి ఒప్పుకుంటాను. 15 రోజులలో రాజీనామా చేయవచ్చు. ప్రీవియస్ యాక్ట్ లో ఎజ్జిస్టింగ్ ప్రొవిజన్ యున్నది. దానిని యిన్ కార్పొరేట్ చేస్తే బాగా వుంటుంది. రెండవది వీలు కాదు. ఎక్కడో రేర్ కేసెస్ వుంటాయి.

Sri C. V. K. Rao:— I beg to move:

"That the Bill as reported by the Joint Select Committee be circulated for the purpose of eliciting public opinion.

Mr. Deputy Speaker:— Motion moved.

The question is:

"That the Bill as reported by the Jonit Select Committee be circulated for the purpose of eliciting public opinion"

The motion was negatived.

Mr. Deputy Speaker:— The question is:

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill. 1975 (as reported by the Joint Select Committee) be taken into consideration.

The Motion was adopted.

CLAUSES 2 & 3

Mr. Deputy Speaker:— The question is:

"That clauses 2 and 3 do stand part of the Bill"

The motion was adopted.

Clauses 2 and 3 were added to the Bill.

CLAUSE 4.

Sri M. Nagi Reddy;— I beg to move:-

"In clause 4 (b) (ii) delete the words 'subject to the condition that atleast one seat shall be reserved ..... whoever are greater in number".

Mr. Deputy Speaker:— Amendment moved.

(శ్రీ ఎమ్. నాగిరెడ్డి.— ఆమెండ్‌మెంట్ నం. 2 చిన్న ఆమెండ్‌మెంట్. డూప్లికేషన్‌గా వచ్చినది క్లాజ్ 4 బిలో "where the combined population at the last census of the Scheduled Castes and the Scheduled Tribes in the village is twenty-five, one seat to the Scheduled Castes or to the Scheduled Tribes, whoever are greater in number", 25 ఉన్నప్పుడు ఒకటి యివ్వాలి అన్నాము 2 లో "where such combined population of the Scheduled Castes and Scheduled Tribes in the village is more than twenty-five but such combined population does not exceed one half of the total population of the village..... subject to the condition that atleast one seat shall be reserved either for the Scheduled Castes or for the Scheduled Tribes, whoever greater in number" అనేది అవసరం లేదు. పైన 25మంది ఉన్నప్పుడు షెడ్యూల్డు కాస్ట్. షెడ్యూల్డు ట్రైబ్స్ ఉన్నప్పుడు ఒక సీట్ తప్పసరిగా యివ్వాలని ఉన్నప్పుడు, బి. 1 లో అంతకంటె మించి ఉన్నప్పుడు పాప్యులేషన్ నిష్పత్తిలో ఇవ్వాలి అన్నప్పుడు సబ్జక్ట్ టు ది కండిషన్ అనేది అవసరం లేదు.

(శ్రీ ఎల్ లక్ష్మణ దాసు:— ఇది రిమూవ్ చేయడం వలన వచ్చిన లాభం ఏమి లేదు. ఇది ఉండడం వల్ల షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు, షేడ్యూల్డ్ కాస్ట్స్‌కు రిప్రిజంటేషన్ దొరుకుతుంది.

Mr. Deputy Speaker:— The question is:

"In clause 4 (b) (ii) delete the words subject to the condition that atleast one seat shall be reserved .... whoever are greater in number."

The amendment was negatived.

Mr. Deputy Speaker:— The question is:

"That clause 4 do stand part of the Bill"

The motion was adopted.

Clause 4 was added to the bill.

CLAUSE 5

Mr. Deputy Speaker;— The question is:

"That clause 5 do stand part of the Bil"

The motion was adopted.

Clause 5 was added to the Bill.

CLAUSE 6

Sri M Nagi Reddy:— Sir I beg to move:-

"In sub-section (7) of section 12 of the principal Act add the following at the end:

"including the election of Upasarpanch and Members of the function Committees"

Mr Deputy Speaker:— Amendment moved.

(శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—సర్పంచ్‌గా ఎన్నికైన వాడు గ్రామ పంచాయతీలో ఎక్స్ అఫీషియో మెంబరు అవుతారని మీటింగులో ప్రిసైడ్ చేసినప్పుడు ఓటింగు హక్కు ఉంటుందని క్లా. 7 లో చెప్పారు. అంతవరకు బాగానే ఉంది. ఉప సర్పంచ్ ఎన్నిక సమయంలోను ఫంక్షనల్ కమిటీల ఎన్నికల సమయంలోను కూడా సర్పంచ్‌కు ఓటింగు హక్కు ఉంటుందని స్పష్టం చేయడం అవసరం, నా సవరణ ఉద్దేశం అది. లేకపోతే అనవసరంగా కోర్టులకు పోవడం, రకరకాల అభిప్రాయాలు రావడానికి అవకాశం ఉంటుంది కనుక నా సవరణను అంగీకరించాలని కోరుతున్నాను. దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే ఇబ్బంది లేదు. మరింత క్లియర్‌గా ఉంటుంది. 11-10 a. m.

(శ్రీ వంకా సత్యనారాయణ:—కోర్టులకు వెళ్ళడానికి లేనిపోని వ్యాఖ్యానాలు రావడానికి అవకాశం ఉంది. స్పష్టంగా లేకపోతే మీటింగులలో మాత్రమే పాల్గొనడానికి హక్కువుంది. కాని ఉపసర్పంచ్, ఫంక్షనల్ కమిటీల ఎన్నికలలో పాల్గొనడానికి హక్కు ఎక్కడా ఇవ్వలేదని వాదించవచ్చు, లా డిపార్టుమెంటు వారిని కూడా మంత్రిగారు మరొకసారి సంప్రదించాలని కోరుతున్నాను. మా సవరణ కాకపోతే మంత్రిగారే సవరణ ఇవ్వవచ్చును.

(శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—సర్పంచ్‌కు మెంబర్‌షిప్ ఎప్పుడైతే ఇచ్చామో మెంబరుకు ఉండే అన్ని హక్కులు ఆయనకు వర్తిస్తాయి. ఓటుచేసే అధికారం వస్తుంది. వేరే సవరణ అక్కరలేదు.

(శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—అటువంటి పరిస్థితిలో మీటింగులో పాల్గొనవచ్చునని అక్కడ ఓటు చేయవచ్చునని మాత్రం ఎందుకు స్పెసిఫిక్‌గా చెప్పారు? అది స్పెసిఫిక్‌గా చెప్పినప్పుడు, నేను చెప్పింది కూడా స్పెసిఫిక్‌గా ఉంటే తగాదాలు లేకుండా పోతాయి.

(శ్రీ కుడిపూడి ప్రభాకరరావు(అమలాపురం):—యాంబిగ్యుయస్‌గా ఉంది. మీటింగులో పాల్గొనవచ్చునని అక్కడ ఓటు చేయవచ్చునని పర్టిక్యులర్‌గా ఉప సర్పంచ్, ఫంక్షనల్ కమిటీల ఎన్నిక విషయంలోకూడా స్పష్టంగావుంటే మంచిది.

(శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—వేను లీగల్ ఒపీనియన్ తీసుకున్నాను. తరువాత ఎట్టి అటంకాలు రావని క్లియర్‌గా ఉందని చెప్పారు. వేరే సవరణ అవసరం లేదు.

Mr. Deputy Speaker:—The question is:

"In sub-section (7) of Sec. 12 of the principal Act add the following at the end:—

"including the election of Upa-Sarpanch and Members of the functional Committees".

The Amendment was negatived.

Sri M. Nagi Reddy:—Sir, I beg to move:

"In sub-section (1) of Sec. 12A of the Principal Act insert the words "by secret ballot" between the words "Gram Panchayat" and "in the prescribed manner".

Mr. Deputy Speaker:—Amendment moved.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:— ఉపసర్పంచ్ ఎన్నిక ఇన్ ది ప్రిస్క్రైబ్డ్ మానర్ అని ఉంది. మరల రూల్సుకు ఈ విషయం వదలకుండా బై సీక్రెట్ బాలట్ అని బిల్లులోనే చేర్చాలని నా సవరణ ఉద్దేశం. లక్ష్మణదాసు గారు ప్రజాస్వామికంగా ఉన్నా, తరువాత వారెవరైనా రూల్సు మార్పు చేయవచ్చును. చట్టంలోనేఉంచే మంచిది.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:— ఎట్టి అనుమానం అవసరం లేదు. రూల్సులో ఖచ్చితంగా బై సీక్రెట్ బాలెట్ అని పెట్టబోతున్నాము.

శ్రీ కె. వెంగళరావు:—ఎట్టి అనుమానం అక్కరలేదు. సీక్రెట్ బాలెట్ అని పెట్టబోతున్నాం. మార్చుకోవాలంటే చట్టంలో పెట్టినా సవరించవచ్చు.

Mr. Deputy Speaker:—The question is:

In sub-section (1) of sec. 12A of the principal Act insert the words "by secret ballot" between the words "Gram Panchayat" and "in the prescribed manner".

The Amendment was negatived.

Sri M. Nagi Reddy:—Sir, I beg to move:

"Add the following proviso at the end of sub-section (2) of Sec. 12-A of the Principal Act :—

"Provided the quorum for the said meeting shall be more than fifty percent of sanctioned strength of the members of the Panchayat".

Mr. Dy. Speaker :—Amendment moved.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:— ఉపసర్పంచ్ ఎన్నిక జరిగినప్పుడు మొత్తం సభ్యులలో 50 శాతం కంటె ఎక్కువ మంది హాజరు కావాలని నా సవరణ ఉద్దేశం. లేకపోతే ఏ నలుగురు వచ్చినా కోరం ఉందని చెప్పి ఉపసర్పంచ్ ఎన్నిక జరిపించే ప్రమాదం ఉంది.

(శ్రీ) జె. వెంగళరావు:—ఇప్పుడున్న రూల్సులోనే ఈ విషయమై స్పష్టంగా ఉంది. వేరే సవరణ అక్కరలేదు.

Mr. Deputy Speaker:—The question is :

"Add the following proviso at the end of sub-section (2) of Sec 12-A of the Principal Act:-

"Provided the quorum for the said meeting shall be more than fifty percent of the sanctioned strength of the members of the Panchayat".

The Amendment was negatived.

Sri L. Lakshmana Das :—Sir, I beg to move the following amendment :

"In the said Bill, in clause 6, in the proposed new Section 12, to sub-section (1), the following further proviso shall be added, namely :—

"Provided also that a member of either House of the State Legislature or of Parliament shall be eligible to be elected as Sarpanch of the Gram Panchayat, but he shall cease to hold office unless within fifteen days from the date of election to such office, he ceases to be a member of either House of the State Legislature or of Parliament by resignation or otherwise; and if a Sarpanch subsequently becomes a member of either House of the State Legislature or of Parliament, he shall cease to hold such office, unless within fifteen days from the date on which he so becomes such member, he ceases to be a member of either House of the State Legislature or of Parliament."

Mr. Deputy Speaker :—Amendment moved.

(శ్రీ) వంకా సత్యనారాయణ:—లెజిస్లేటర్స్ ఎలక్ట్ కావడానికి ప్రొవిజన్ పెట్టారు. ఆయన ఎలక్ట్ అయిన తరువాత పంచాయతీకి రిజైను చేసి ఇక్కడ ఉంటారేమో. అక్కడ వుండాలి.

(శ్రీ) జె. వెంగళరావు:—దానికో, దీనికో ఒక దానికి రిజైను చేయాలి.

(శ్రీ) వంకా సత్యనారాయణ:—పంచాయతీకి వెళ్ళాలన్నప్పుడే కంపెల్సు చేస్తారు. అందువల్ల లెజిస్లేచర్ మెంబర్‌షిప్ కే కంపల్సరీగా రిజైను చేయాలి. లేకపోతే డబ్బు వేస్టు అవుతుంది. డూప్లికేషన్ అవుతుంది.

(శ్రీ) యమ్. నాగిరెడ్డి:—గ్రామ పంచాయతీకి, సమితికి డైరెక్టు ఎన్నిక ద్వారా ఎన్నికయిన తరువాత మరల ఇక్కడ లెజిస్లేటర్‌గానే వుంటాను అంటె అక్కడ డైరెక్టు ఎలక్షను పెట్టాలి, డబ్బు ఖర్చు అంతా వుంటుంది.

(శ్రీ జె. వెంగళరావు:—వారు ప్రొపొజ్ చేస్తే మీద యమ్.యల్.ఏ. షిప్ కి రిజైను చేస్తాము అంటే ఈ సీటుకు మాత్రము ఎలక్షన్ పెట్టవద్దా? ఇది వరకు చట్టములో వున్నదే ఇది.

(శ్రీ వి. శ్రీకృష్ణ:—రెండు పదవులు వుండవచ్చును అంటే వేరే విషయము. అడ్జెట్ ఫ్రాంచైజ్ సిస్టమ్ మీద తాలూకా అంతా ఓటింగు జరిపిన తరువాత అక్కడ పోటీచేసిన వారు దానిని వదలుకొంటే మరల ఎలక్షను పెట్టవలసివుంటుంది.

(శ్రీ జె. వెంగళరావు.—పీపుల్స్ రిప్రజెంటేషను ఆక్టు ప్రకారం ఓటరు సైమల్టేనియస్‌గా రి సిడెూజక వర్గములలో కంటెస్టు చేయవచ్చు. ఎలక్టు అయిన తరువాత రెండు నిడెూజక వర్గాలకు రిజైన్ చేయాలి. లేకపోతె మూడవది సీజ్ అవుతుంది.

Mr. Deputy Speaker :—The question is;

"In the said Bill, in clause 6, in the proposed new Section 12, to sub-section (I). the following further proviso shall be added, namely :

"Provided also that a member of either House of the State Legislature or of Parliament shall be eligible to be elected as Sarpanch of the Gram Panchayat, but he shall cease to hold office unless within fifteen days from the date of election to such office, he ceases to be a member of either House of the state Legislature or of Parliament by resignation or otherwise, and if a Sarpanch subsequently becomes a member of either House of the State Legislature or of Parliament, he shall cease to hold such office, unless within fifteen days from the date on which he so becomes such member, he ceases to be a member of either House of the State Legislature or of Parliament."

The motion was adopted.

Mr. Deputy Speaker:—The question is:

"That Clause 6 as amended do stand part of the Bill."

The Motion was adopted and Clause 6 as amended was added to the Bill.

CLAUSES 7 & 8.

Mr. Deputy Speaker :—The question is :

"That Clauses 7 and 8 do stand part of the Bill".

The motion was adopted and clauses 7 and 8 were added to the Bill.

NEW CLAUSE 9.

Sri L. Lakshmana Das :—Sir, I beg to move:

"After the existing Clause 8, the following new clause 9 shall be added.

"9. In section 17..

(i) in the opening Paragraph, the words "and no muttadar"· shall be omitted;

(ii) in the Explanation there under, clause (c) shall be omitted".

Mr. Deputy Speaker : —Amendment moved.

(Pause)

The question is :

"After the existing Clause 8, the following new clause 9 shall be added.

"9. In Section 17..

(i) in the opening Paragraph, the words "and no muttadar" shall be omitted ;

(ii) in the Explanation thereunder clause (c) shall be omitted"

The Amendment was adopted.

Mr. Deputy Speaker : —The question is :

"That New Clause 9 do stand part of the Bill."

Motion was adopted and New Clause 9 was added to the Bill.

Clauses 9 to 13, renumbered as 10 to 14.

Sri L. Lakshmanadas :—Sir, I beg to move :

"Renumber the Clauses 9 to 37 as Clauses 10 to 38 respectively".

Mr. Deputy Speaker :—Amendment moved.

The question is :

"Renumber the Clauses 9 to 37 as Clauses 10 to 38 respectively".

The Amendment was adopted.

Mr. Deputy Speaker :—The question is :

"Clauses 9 to 13 renumbered as 10 to 14 do stand part of the Bill".

The Motion was adopted, and clauses 9 to 13 renumbered as 10 to 14 were added to the Bill.

Clause 14 renumbered as Clause 15

Sri M. Nagi Reddy :—Sir, I beg to move :

"In sub-clause (2) of clause 14 for the words 'Ninety days substitute the words "thirty days".

Mr. Depuy Speaker :—Amendment moved.

11-20 a.m.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—క్లాజు 14లో నా అమెండ్‌మెంటు వుంది. పేజీ 21 బిల్లు లో క్లాజు 14 (2) (2)లో వున్నది. అంటే ప్రతి నెలకు ఒక మీటింగు జరపాలి అని. ప్రతి 6 నెలలకు గ్రామ సభ మీటింగు జరగాలని చెప్పి it shall be the duty అన్నారు. కరెక్టు. పైన ప్రతి నెల మీటింగు జరగాలి అన్నారు. అతని మీద యాక్షన్ తీసుకోవాలి అనేప్పటికి 90 రోజులు మీటింగు జరగకుండా వుంటే యాక్షన్ తీసుకోవాలి అన్నారు.

(శ్రీ) జె. వెంగళరావు :—అది ఎగ్జిస్టింగు యాక్టులో కూడా వుంది. ఎగ్జిస్టింగు యాక్టులో కూడా జిల్లా పరిషత్తు, సమితి, పంచాయతీ సమితి మీటింగు జరపాలి గాని ఆ మూడు నెలల గ్రేసు పిరియడ్ లోపల జరపకపోతే he will cease to be Sarpanch.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—ప్రతి నెల జరపాలని అన్నారు. కాబట్టి ప్రతి నెల జరపకుండా మూడు నెలలకు ఒకసారి జరిపితే సీజ్ కావలసిన అవసరం లేదు.

(శ్రీ) జె. వెంగళరావు :—ప్రతి నెల జరపాలి. కనీసం అట్లా జరపకుండా పోతే మూడు నెలలకు కూడా జరపకపోతే పోతుంది అన్నమాట.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—కాబట్టి నెల నెలా జరపకుండా 3 నెలలకు ఒకసారి జరిపితే ఆ సర్‌పంచి పోడుకదా. అతని మీద ఎక్షన్ ఏమిటి? అతను పోడు కదా?

(శ్రీ) జె. వెంగళరావు :—పోడు, పోడు. అట్లనే ఉంటాడు.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—అప్పుడు నెలకు ఒకసారి మీటింగు అవసరము ఏమి వుంది?

(శ్రీ) జె. వెంగళరావు :—నెలకు ఒకసారి మర్యాదగా జరపాలి అని చెప్పాము. మర్యాదగా జరపకపోతే మూడు నెలలకు ఒకసారి పోతాడు.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—"It shall be the duty" అన్నారు. 'మే' కూడా కాదు. 'మే' అంటే.....

(శ్రీ) జె. వెంగళరావు :—జరపాలని వుంది. త్రీ మాత్స్ గ్రేసు పిరియడు. ప్రొసెడురల్ పీక్షల్లో కూడా వుంది.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—కాబట్టి అట్లా అయితే ఇట్ షల్ బి అనే బదులు ordinarily he has to conduct అనండి.

(శ్రీ) కె. వెంగళరావు :—కనీసం ఆ క్లాజు వుంటే అందరూ జరుపుతారు అని.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—ఏమీ జరపరు.

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (2) of clause 14 for the words 'Ninety days' substitute the words 'thirty days'".

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"Clause 14 renumbered as 15 do stand part of the Bill".

The motion was adopted and clause 14 renumbered as 15, was added to the Bill.

Clauses 15 to 18, renumbered as 16 to 19.

Mr. Deputy Speaker :—The question is ;

"Clauses 15 to 18, renumbered as 16 to 19 do stand part of the Bill".

The motion was adopted and clauses 15 to 18, renumbered as 16 to 19 were added to the Bill.

Clause 19, renumbered as 20.

Sri M. Nagi Reddy :—Sir, I beg to move :

"Add the following proviso at the end of sub-section (9) of section 50 of the Principal Act..

"Provided the Sarpanch or Upasarpanch shall be given an opportunity to submit his reply for the allegations levelled against them before suspending from their respective offices".

Mr. Deputy Speaker :—Amendment moved.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :— ఇప్పుడు జరుగుతున్నటువంటిది చూస్తే క్రింద ఆఫీసర్స్ ఎలా చేస్తున్నారో అందరు కూడా కాంగ్రెస్ టెంచెస్ నుంచి అప్పోజిషన్ బెంచెస్ నుంచి కూడావస్తూ ఉన్నాయి మనకు. ఈ సందర్భంలో ప్రైమా ఫేసీ ఉన్నది అనుకోగానే మేము సస్పెండు చేస్తాము. అతనికి ఏమీ నోటీసు యివ్వము, అడగవలసిన అవసరములేదు, ప్రైమా ఫేసీ ఉన్నదని మా పంచాయతి ఎక్స్టెన్షన్ ఆఫీసరు, డి.పో.టి అనుకోగానే మేము 3 నెలలు సస్పెన్షన్ చేస్తాము అంటే బాగా లేదు. సస్పెన్షన్ అధికారం ఉంచుకుంటే ఉంచుకోండి Without taking his reply ? What are the allegations levelled against him ? What is his reply ? Whether proved or not... అనే నిషయం కూడా చూడకుండా ఆఫీసర్స్‌కి తోస్తే చాలు సస్పెన్షన్ చెడతాము అంటే చాలా ఘోరముగా ఉంటుంది. దీనిని మిస్-యూజ్ చేస్తారు గనక్ష మైంపు

ఉద్దేశం మంచిది కావచ్చు. కాని మంత్రిగారి ఉద్దేశము ఏదైనప్పటికి కూడా క్రింద ఆఫీసర్లు ఇంప్లిమెంటేషను పార్టు వచ్చేటప్పటికి దీనిని దుర్వినియోగంచేసి, మొత్తం వేల మీద కాజేసేవాడి జోలికి పోడు గాని ఒక నెలలో పెట్టలేదనో ఏదో కారణాలచేతనో నీవు నీ బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదు కాబట్టి నిన్ను మూడు నెలలు సస్పెండు చేస్తాను అంటాడు కాబట్టి atleast he may be given an opportunity to explain his position. కానికి 15 రోజులు పెట్టండి, 20 రోజులు పెట్టండి. ఆ ప్రొవిజన్ పెట్టాలి.

(శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—మళ్ళీ వాళ్ళను ఎక్స్ప్లనేషను అడిగేటట్లు అయితే మనం సస్పెన్షన్ ఎందుకు పెడుతున్నామో ఆ పర్పసే ఫెయిల్ అవుతుంది. ఇది మూడు మాసాలు అని చెప్పినా నేను ఇతర రాష్ట్రాలలో చూశాము, 4,5 రోజులే సస్పెండ్ చేశారు. అందుచేతను వెంటనే సస్పెండు చేస్తారు అనే ఒక భయముతో జాగ్రతగా ఉండాలని, దీనిక్రింద అది అవసరములేదు. ప్రతి వాళ్ళను సస్పెండు చేసే పద్ధతిలోనికి వెళ్ళదు.

(శ్రీ వంకా సత్యానారాయణ :—దీని ఉదేశం మంచిదే. కరప్షన్ చెక్ చేయడంకోసం, తరువాత కొంచెం జాగ్రత్తగా ఉండటంకోసం. అదిమంచిదే. కాని ఇందులో అఫిషియల్ కరప్షన్ ఇన్క్లూడ్ కాకూడదు ఇంత బోల్డ్‌గా ఎప్పుడు అయితే పెట్టామో అప్పుడు ఆటోమెటిక్‌గా అఫిషియల్ కరప్షన్‌కూడా ఉంటుంది. ఆపర్చ్యునిటీ ఇచ్చే అవకాశం కూడా లేదు కనుక నువ్వు ఈ తప్పు చేశావు సస్పెండు చేస్తాను లేకపోతే నువ్వు నాకు ఏమి ఇస్తావో చెప్పు అని కూర్చుంటాడు. అలా కాకుండా, మీరు ఎక్కువ టైము ఇవ్వనక్కరలేదు, ఎక్కువ ఇస్తే అది ప్రొలాంగు చేస్తాడు. అందుచేత ఒక వారము పెట్టండి.

(శ్రీ జె. వెంగరావు —ఒక వారము పెట్టినా మీరు అన్న బిజినెస్ జరుగుతుంది. అందుచేత పెట్టకుండానే ఉంచాము. పెండింగు ఇన్వెస్టిగేషన్ అనేది పెట్టాము. టైము ఇచ్చి నోటీసు ఇస్తే సస్పెన్షన్ అక్కరలేదు. ఇంక రిమువలే. వేరీజ్ ది నీడ్ ఫర్ సస్పెన్షన్ క్లాజ్ ? ఎప్పుడైతే నోటీసు ఇచ్చి అతని దగ్గర ఎక్స్ప్లనేషన్ కాల్ ఫర్ చేశామో ఉయి కెన్ రిమూవు హిమ్.

(శ్రీ వంకా సత్యనారాయణ :—వెంగళరావుగారికి పంచాయతీల విషయాలు బాగా తెలుసు నేను ఒక రెండు ఇన్సిడెంటులు కోట్ చేస్తాను. ఎంత దుర్వినియోగం జరిగిందో చూడండి. మేము (లెజిస్లేటర్స్) అందరముకూడా మీకు లెటర్స్ వ్రాసిన తరువాత కాటకోళ్ళూరంలో పనులు చేయకుండా డబ్బు తినేసి వాయిగా ఉన్నాడు. నేను ఒక డి.ఓ. లెటర్ వ్రాశాను. So for department has not taken any action. Where as గ్రామ కంట్రిబ్యూషన్ పెట్టినందుకుగాను ఊరిలో ప్రజలందరూ డబ్బులేని వాళ్ళు అయి అది బాగా బీద గ్రామం అయితే పంచాయతీ నిర్మాణం చేసి ఏక్చ్యువల్‌గా వారు ఖర్చు పెట్టారు. రిపోర్టు కూడా అలాగే వచ్చింది. ఇతనిని తీసివేశారు అతనిని ఉంచారు - - -

శ్రీ కె. వెంగళరావు :—ఆది ఎక్కడో లేర్ కేప్ చానిని ఇనగ లైజు చేయవద్దు:—

శ్రీ వంకా సత్యనారాయణ :—పురుషోత్తమ పల్లి, గోకరవమండి...

శ్రీ కె. వెంగళరావు :— తీసేసే వాళ్లకోసమే ఇప్పుడు ఈ సస్పెన్షన్ పెట్టింది.

శ్రీ వంకా సత్యనారాయణ :—తీసేసే వాడు సుఖంగా ఉన్నారు. తీసినవాడిని తీసేశారు. 7 రోజులు అని పైము ఇస్తే — రేపు బ్రొద్దున కోర్టుకు పోయి, అపర్ట్యునిటి ఇవ్వలేదు, ఫండమెంటల్ రైట్స్ అని గొడవ తీసుకు వస్తాడు.

శ్రీ కె. వెంగళరావు :—దీనికి కోర్టుకి సంబంధం లేదు.

Sri Ch. Parsuram Naidu :—The non-official office holder cannot be equated with the public servant. It is true that a public servant cannot be suspended even without taking the explanation. But in this case regard has to be shown to democracy. It is a democratic function and the man is our colleague and if such a man has to be suspended without giving an opportunity to him is not good. Let him have an opportunity to place facts before you.

శ్రీ కె. వెంగళరావు :— అసెంబ్లీ ఫంక్షనింగ్‌ని సస్పెండ్ చేసి ప్రెసి డెంటు రూలుక్రింద పెట్టె ప్రావిజన్ రాజ్యాంగములోనే వుంది. మనము అట్లా కొన్ని రోజులు వున్నాము కూడా. అందువల్ల అందులో పెద్ద యిబ్బంది ఏమీ లేదు. 11-30 a.m.

శ్రీ వి. శ్రీకృష్ణ :—లీగల్ డిఫికల్టీ, ప్రాక్టికల్ డిఫికల్టీ బాగా ఆలోచించాలి. వారికి ఆపర్‌చ్యూనిటీ యివ్వకుండా యాక్షను తీసుకొంటే రిట్ వేయడానికి వారికి ఎప్పుడూ అవకాశము వుంది. అప్పుడు లిటిగేషనులో పెడుతాము. లిటిగేషన్‌లో పడినాము అంటే వారు తోక అడిస్తారు. ప్రైమా ఫేసీ కేసు వున్నపుడు వారు ఫర్దర్‌గా తినకుండా చెక్ డ్రాయింగ్ పవర్స్ విత్‌డ్రా చేసి ఎక్స్‌ప్లనేషన్ యివ్వడానికి ఆపర్‌చ్యూనిటీ యివ్వవచ్చు.

శ్రీ కె. వెంగళరావు :—రిమూవ్ అయినవారు కూడా రిట్ వేసి కంటిమ్యూ అయిన వారు చాలమంది వున్నారు. కనుక అంత భయపడవలసిన అవసరం లేదు.

Mr. Deputy Speaker :—The question is :

"Add the following proviso at the end of sub section (9) of section 50 of the principal Act :

"Provided the Sarpanch or Upa-Sarpanch shall be given an opportunity to submit his reply for the allegations levelled against them before suspending from their respective offices.".

The Amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

" That the Clause 19 renumbered as 20 do stand part of the Bill."

The Motion was adopted and the Clause 19 renumbered as 20 was added to the Bill.

Clause 20 renumbered as 21

Sri V. Srikrishna :—Sir, I beg to move :

"Delete sub-clause (1) and (2) of Clause 20".

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

The question is :

"Delete sub-clause (1) and (2) of Clause 20".

The Amendment was negatived.

(Pause)

The question is :

"That Clause 20 renumbered as 21 do stand part of the Bill".

The Motion was adopted and the Clause 20 renumbered as 21 was added to the Bill.

Clauses 21 to 23 renumbered as Clauses 22 to 24.

Mr. Deputy Speaker :—The question is :

"That Clauses 21 to 23 renumbered as Clauses 22 to 24 do stand part of the Bill."

The Motion was adopted and Clauses 21 to 23 renumbered as Clauses 22 to 24 were added to the Bill.

Clause 24 renumbered as Clause 25.

శ్రీ యమ్. నాగిరెడ్డి:— పంచాయతీలకు ఆర్థిక వనరుల విషయము. పంచాయతీలు స్టెబిలైజ్ కావాలని, వాటికి తగిన ఆర్థిక వనరులు యివ్వాలని మంత్రిగారు తమ ఉపన్యాసమంతలోనూ చెప్పారు. పంచాయతీలకు తగిన వనరులు లేవు. యిబ్బంది పడుతున్నారని వెంగళరావుకమిటి రిపోర్టులోనూ చెప్పారు. హైపవర్ కమిటీ రిపోర్టులో కూడ అనేక సజెషన్స్ యిచ్చారు. సర్చార్జి వేసుకోవడానికి పంచాయతీలకు అధికారం వుండాలన్నారు. సేల్స్ టాక్సు పెర్సంటేజి

యివ్వాలని, సారాయి, కల్లు పాటల మొత్తము యివ్వాలని, లాండ్ రెవెన్యూని డబుల్ చేసి దానిలో 50 శాతం పంచాయతీలకు యివ్వాలని వున్నది.పంచాయితీల, పంచాయితీ సంస్థల ఆదాయము పెరగడానికి సంబంధించినది మొదటి సవరణ. There is a provision in the Principal Act Under Section 69 (4). "Every Gram Panchayat also levy duty in the form of sur-charge on the Seigniorage fees collected by Govt. on materials, minerals quarried in the village; provided that rate at which that duty shall be levied and fixed by the Gram Panchayat with the previous approval".. ఆచరణలో ఇది ఏమీ ఉపయోగము లేకుండా పోయింది. ప్రభుత్వ ఖజానానుంచి డబ్బు యివ్వడం ఒక ఎత్తు దానినుంచి వచ్చే దేదో చెప్పడముతోపాటు ఆయా గ్రామాలలో క్వారీస్ వుంటే ఎక్స్‌పోర్టు చేస్తున్న ఇండస్ట్రీయలిస్టు వున్నప్పుడు, వారు అదనముగా లాభాలు సంపాదిస్తున్నప్పుడు సర్చార్జి వేసుకొనడానికి అధికారము పంచాయితీకి వుండాలి. ఆ భూమి ఎందుకూ పనికిరాకుండాపోతుంది. లారీలు ఆ రోడ్స్‌పైన తిరుగుటవల్ల వంచాయతీ రోడ్సు దెబ్బ తింటాయి. అందు వల్ల ప్రభుత్వము చేసేదానిలో సర్చార్జి వేసుకొనడానికి వారికి కూడ అధికారము వుండడము అవసరము.

That is why, I am proposing this amendment:

"Add the following sub-clauses in clause 24:

"(1) In section 69 of the Principal Act delete sub-section (4) and proviso completely and insert the following:

(4) Every Gram Panchayat may also levy a duty in the form of surcharge on the Seigniorage fees collected by the Government on materials and minerals quarried in the village.

Provided that the rate at which such duty shall be not more than twenty-five percent and shall be fixed by a resolution of the Panchayat."

Mr. Deputy Speaker:—Amendment moved.

Sri M. Nagi Reddy:— There must be specific percentage and there shall be power given to Gram Panchayat. ఈ డబ్బును ప్రభుత్వము నుంచి ఇవ్వలేము అంటున్నారు. పోని పంచాయతీ 1-40 a. m
సమితులకే కలెక్టు చేసుకుందామంటే వారికి అధికారములు యివ్వడము లేదు. ఎట్లాగయినా యివ్వండి- There must be specific percentage and the Gram Panchayat should be given power to levy surcharge అన్నాము. పోని 25 శాతము కాకపోతే 15 శాతమో, 10 శాతమో ఎంతో కొంత యివ్వండి అన్నాము. మీరు ఎంతో కొంత శాతము యీ పంచాయతీలకు డబ్బు వచ్చే మార్గము చూడాలి.

(శ్రీ) జె. వెంగళరావు:— ఇపుడు క్వారీస్ మీద, మైన్స్‌మీద 25 శాతము వరకు సెస్సు వేస్తున్నాము అంటే ఆ సెస్సు మీద వచ్చే ఆదాయమును ఆ ప్రాంతం లోని రోడ్ల అభివృద్ధి కొరకు ఉపయోగించేట్లు చూస్తున్నాము కదా.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి:— ఈ సెస్సు డబ్బు గవర్న్‌మెంటు హైవేస్ డిపార్ట్‌మెంటుకు పోతుంది. ఈ పంచాయతీలకు ఖర్చులకు ఎక్కడ వస్తుంది?

(శ్రీ) జె. వెంగళరావు.— ఇపుడు మాచర్లలో సిమెంటు ఫ్యాక్టరీ దగ్గర లైమ్‌స్టోన్ మీద ఎక్కడయితే సెస్సు వేస్తున్నామో అక్కడ ఖర్చు పెడుతున్నాము. మైనింగ్ ఏరియా డెవలప్‌మెంటు కోసము యాక్టుచేశాము. ఆ విషయము నాగిరెడ్డి గారికి కూడా తెలుసును. ఎక్కడయితే యీ పన్నులు వేశామో అక్కడనే ఖర్చు పెడతాము.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి:— ఇపుడు 10 వ ఎమెండుమెంటు విషయంలో మీరు చెప్పాలి.

Mr. Deputy Speaker:—The question is:

"Add the following sub-clauses in Clause 24—

(1) In section 69 of the Principal Act delete sub-section (4) and proviso completely and insert the following—

(4) Every Gram Panchayat may also levy a duty in the form of surcharge on the Seigniorage fees collected by the Government on materials and minerals quarried in the village.

Provided that the rate at which such duty shall be not more than twenty-five percent and shall be fixed by a resolution of the Panchayat".

The Amendment was negatived.

Sri M. Nagi Reddy:—Sir, I beg to move the following Amendment:

"Add the following as sub-section (7) (8) and (9) of section 69 of the Principal Act.

"(7) Every Gram Panchayat shall be paid at the rate of rupees four per head as per the last census as population grant by the Government every year.

(8) Every Gram Panchayat shall be paid twenty-five percent of the seigniorage fees collected by the Government on materials and minerals quarried in the village."

(9) Fifty percent of the Land Revenue collected by the Government shall be made over to the Gram Panchayats on the basis of population as per the last census of each Panchayat.

Every Gram Panchayat may levy a local surcharge of five per-cent on sales tax collected by the Government.

Every Gram Panchayat may levy a local surcharge of five per-cent on the bid amount of toddy and arrack shops."

Mr. Deputy Speaker:—Amendment moved.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి :—అధ్యక్షా, ఇపుడు యీ పంచాయితీలకు హైపవర్ కమిషన్ వారు రిపోర్టు ప్రకారము 50 శాతము ఉన్నది. ఇపుడు ఉన్న లాండు రెవిన్యూను డబుల్ చేసినట్లయితే ఆ దామాషా ప్రకారము యీ పంచాయితీలకు గ్రాంటులు యివ్వాలి. ఈ పంచాయితీలకు యిపుడు 25 శాతము ప్రకారము మాత్రమే యిస్తున్నారు. లాండు రెవిన్యూ 14 కోట్లకు పెరిగినా దామాషాలో యీ పంచాయితీలకు ధన సహాయము చేయడము లేదు. ఇపుడు 4 రూపాయల చొప్పున లెక్క వేసినట్లయితే 4 1/2 కోట్ల జనాభాకు 16 కోట్ల రూపాయలు అవుతుంది. పోని 4 కాకపోతే మూడు రూపాయలు యివ్వండి. మూడు రూపాయలు కాకపోతే రెండు రూపాయల చొప్పునయినా యివ్వండి- కాని అసలు యివ్వకుండా ఉంచే ఎట్లాగు ?

(శ్రీ) జె. వెంగళరావు :—అంటే వాటర్ రేట్లతో కూడా కలిపి మీరు చెబుతున్నారా ?

(శ్రీ) ఎం. నాగిరెడ్డి :—అది తీసివెయ్యాలి. ఈ లాండు రెవిన్యూ 12, 15 కోట్లు పెరిగినా కోటిన్నర మాత్రమే యిస్తున్నారు. నేను చెప్పిన 4 రూపాయల చొప్పున అయితే 50 శాతము అవుతుంది. ఇపుడు సర్ చార్జి అంటూ సెంట్రల్ గవర్నమెంటువారు స్టేటు గవర్నమెంటు, స్టేటు గవర్నమెంటు పంచాయితీమీద వేస్తున్నారు. మీ రిపోర్టులో కూడ యీ పంచాయితీలకు ధన సహాయము చేయవలసిందిగా రికమెండు చేసినారు.

(శ్రీ) జె. వెంగళరావు :—నా రిపోర్టులో రూపాయి అని మాత్రమే ఉంది. నేను ఏమి వ్రాసినా నాకు బాగా గుర్తు ఉంటుంది.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి :—ఆవాడు ఉన్న లాండు రెవిన్యూనుబట్టి మీరు ఆ రేటును రికమెండు చేసి ఉంటారు.

(శ్రీ) జె. వెంగళరావు :—ఇపుడు యాక్టులో ప్రొవిజన్ లేదు. ప్రతి జిల్లా పరిషత్తుకు గవర్నమెంటువారి ఫయినాన్షియల్ పొజిషన్ బట్టి రెండు కోట్ల 10 లక్షల రూపాయలు యిపుడే రిలీజు చేసాము. దీనికి యాక్టులో ప్రొవిజన్ అక్కరలేదు. మీరు 14 కోట్లు అడిగారు. కాని మేము 20 కోట్లు దాకా ఇవ్వవచ్చు.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి :—మీరు కనీసము మనిషికి 3 రూపాయల చొప్పున కాని, 2 రూపాయల చొప్పున కాని యిస్తూ యాక్టులో ఎమెండుమెంటు తీసుకు రండి.

(శ్రీ జె. వెంగళరావు :—మీరు చాలా సిన్సియర్‌గా అడుగుతున్నారు యాక్టులో ప్రొవిజన్ లేకపోయినా ఎలాటుమెంటు చేసేటపుడు కన్‌సిడరబుల్‌గా చేస్తాము.

(శ్రీ ఎం. నాగిరెడ్డి :—మీరు ఎంత ఎలాటు చేస్తారో చెప్పడములేదు. ఎంత ఖచ్చితముగా ఎలాటు చేస్తారో చెప్పండి.

(శ్రీ జె. వెంగళరావు :—ఎంత ఎవైలబుల్‌గా ఉంటే అంత యిస్తాము. ఫండ్స్ పొజిషన్‌ను బట్టి ఎలాటు చేస్తాము. దానిని యాక్టులో ఎమెండుమెంటు తీసుకువచ్చే ప్రశ్నలేదు. గవర్నమెంటు యీ ఎలాటుమెంటు విషయములో చాలా లిబరల్‌గా ఆలోచిస్తుందని మాత్రము చెబుతున్నాను.

(శ్రీ వంకా సత్యనారాయణ :—ఇపుడు యాక్టులో ప్రొవిజన్ లేదని ముఖ్య మంత్రిగారు అంటున్నారు. వారి రిపోర్టులో కూడా పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు ఆర్థిక సహాయము చేసి వాటిని స్ట్రెంథెన్ చేయవలసి ఉంటుందని అందుకోసము అవసరమైతే స్టాట్యూటరీ ప్రొవిజన్స్ తీసుకోవాలని మీరు సలహా కూడా యిచ్చారు.

(శ్రీ జె. వెంగళరావు :—స్టాట్యూటరీ ప్రొవిజన్ అంటే ఏమిటి? ఇపుడు పశ్చిమ గోదావరి జిల్లాలో పెదపాడు గ్రామ పంచాయతీని తీసుకుంటే అక్కడ పంచాయతీ సర్‌పంచ్, ప్రజలు కష్టపడి చేపలనుపట్టగా డబ్బు తీసుకువచ్చి వచ్చిన వారికి ఉన్న టాంకుల నిండా పోసుకున్నారు. అందువల్ల వారికి సంవత్సరానికి లక్షరూపాయలుదాకా ఆదాయము వస్తున్నది. కాబట్టి పంచాయతీ సమితులు రేమ్యూనరేటివ్‌గా ఉండే ఎంటర్‌ప్రయిజస్ ఏర్పరచుకుంటే గవర్నమెంటు గ్రాంటులు వారికి మంజూరుచేసి సహాయము చేస్తుంది. పంచాయతీలు చేపల వల్ల, పాపులు కట్టడముద్వారా, మార్కెట్లు నిర్మించుకోవడము ద్వారా ఆదాయమును సంపాదించుకోవాలి.

(శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా, పెదపాడువంటి 80 ఎకరాలు 60 ఎకరాలు, 70 ఎకరాల చెరువులు గల గ్రామ పంచాయితీలు ఎన్ని ఉన్నాయి? అటువంటి పంచాయితీ సమితి ఒకటయినా మన రాష్ట్రములో ఉన్నదా? పెదపాడు పంచాయితీల లాంటిని ఎక్కడ ఉంటే అక్కడ ఎవరయినా అట్లా రెమ్యూనరేటివ్ ఎంటర్ ప్రయిజెస్ స్థాపించుకోవలసినదే. ఇపుడు నేను చెప్పేది ఏమిటంటే అట్లా పంచాయితీలకు సరైన ఆదాయము లేనపుడుస్టాట్యూటరీగ్యారంటీ యిచ్చి యీ పంచాయితీలకు సహాయపడితే తరువాత వారే ఆ డబ్బుతో ఆగ్ మెంటు అవుతారు. అట్లా కాకుండా మొదలే వారిని డబ్బు చూసు కోమంటే వారు ఎక్కడనుంచి తెచ్చుకుంటారు? ఇపుడు పంచాయితీలు వాటర్ వర్క్స్ రోడ్లు మొదలగునవి అభివృద్ధి చేసుకోవాలి. కాబట్టి ముఖ్యమంత్రిగారు దయచేసి మనిషికి 2 రూపాయలు చొప్పనయినా యిచ్చేట్లు చూడాలి.

(శ్రీ జె వెంగళరావు :— ఆర్థిక పరిస్థితులు బాగుపడితే మీరు అడిగినట్లు రెండు రూపాయలు కాదు ఐదు రూపాయలు యిద్దామని ఉంది. అసలు మీర్లు

అడిగే యా రెండురూపాయలు ఇూ పంచాయితీలకుసరిపోదు. మేము ఈ పంచాయితీలకువాటర్ వర్క్సుకు అయ్యేడబ్బు కంట్రిబ్యూషన్ లేకుండా గవర్నమెంటు 8 లక్షలకు, బేర్ చేస్తున్నది 10 లక్షలు యిట్లా మీరు అడిగేదానికంటే ఎక్కువే వారికి సహాయముచేస్తున్నాము. తరువాత మీరు మా రిపోర్టును బాగుగా చదివినట్లు లేదు. ఎందుకంటే మారిపోర్టులో పంచాయితీలు కూడా వారి రెమ్యూనరేటివ్ ఎంటర్ ప్రయిజెస్ బాగా పెంచుకోవాలని ప్రాసాము.

(శ్రీ వంకా సత్యనారాయణ :— ముఖ్యమంత్రిగారు 2 రూపాయలకు 10 రూపాయలు యిస్తామంటున్నారు. పూర్వము ఒక రాజుగారు ఆయన ఆస్థానములో ఉన్న ఒక కవిగారికి ఏనుగును బహుకరించారట. ఏనుగును ఆ కవి మేపలేక బాధపడ్డాడుట. మీరు రెండు రూపాయలకు ఒప్పుకుంటే అక్కడ పంచాయతీల సమస్య కొంతవరకైనా తీరుతుంది.

(శ్రీ కె. వెంగళరావు:— సత్యనారాయణగారు చాలా సానుభూతితో చెప్పారు. ఈ పంచాయతీ సమితులు వారి కాళ్లమీద వారు నిలబడేట్లు చూస్తాను.

Mr. Deputy Speaker:—The question is:

"Add the following as sub-section (7) (8) and (9) of section 69 of the principal Act.

"(7) Every Gram Panchayat shall be paid at the rate of rupees four per head as per the last census as population grant by the Government every year.

(8) Every Gram Panchayat shall be paid twenty-five percent of the Seigniorage fees collected by the Government on materials and minerals quarried in the village.

(9) Fifty percent of the Land Revenue collected by the Government shall be made over to the Gram panchayat on the basis of population as per the last census of each Panchayat.

Every Gram Panchayat may levy a local surcharge of five percent on sales tax collected by the Government.

Every Gram Panchayat may levy a local surcharge of five percent on the bid amount of toddy and arrack shops."

The Amendment was negatived.

Mr Deputy Speaker:—The questian is:

"That Clause 24 renumbered as Clause 25 do stand part of the Bill".

The Motion was adopted and Clause 24 renumbered as Clause 25 was added to the Bill.

Clause 25 renumbered as Clause 26

Sri L Lakshmanadas:—Sir, I beg to move.

"In Clause 25, renumbered as 26 for item (ii) in sub-Clause (1), substitute the following:—

"(ii) for the Explanation, the following Explanation shall be substituted. namely:—

Explanation:—For the purposes of this section—(i) the expression 'person' shall include a firm or a branch thereof, a body corporate or a branch thereof, association or joint Hindu family; and

(ii) the expression 'company' shall include a banking company as defined in the Banking Companies Act, 1949"

Mr. Deputy Speaker:—The Amendment moved,

Mr. Deputy Speaker:—The question is:

"In clause 25 renumbered as 26 for item (ii) in Sub-Clause (1), substitute the following:—

"(ii) for the Explanation, the following Explanation shall be substituted, namely:—

Explanation:—For the purpose of this section—

(i) the expression 'person' shall include a firm or a branch there of a body corporate or a branch thereof, association or joint Hindu family; and

(ii) the expression 'company' shall include a banking company as defined in the banking Companies Act, 1949.

The Amendment was adopted.

(pause)

The question is:

"That Clause 25 renumbered as Clause 26 as amended do stand part of the Bill."

The Motion was adopted and Clause 25 renumbered as Clause 26 as amended was added to the Bill.

Clauses 26 to 37 renumbered as Clauses 27 to 38

Mr. Deputy Speaker:—The question is:

"That Clauses 26 to 37 renumbered as Clauses 27 to 38 do stand part of the Bill.

The Motion was adopted and Clauses 26 to 37 renumbered as clauses 27 to 38 were added to the bill.

Clause 1

Sri L. Laxmanadas :—Sir, I beg to move:

"In Sub-Clause (1) of Clause 1, for the word '(Amendment), substitute the words "(Second Amendment)".

Mr. Deputy Speaker:—The amendment moved.

(pause)

The question is :

"In Sub-Clause (1) of Clause 1, for the word "(Amendment),', substitute the words "(Second Amendment)"

The Amendment was adopted.

(Pause)

The question is :

"That Clause 1 as amended do stand part of the Bill."

The Motion was adopted and Clause 1 as amended was added to the Bill.

Long Title and Enacting Formula

Mr. Deputy Speaker :— The question is :

"That the long title and Enacting Formula do stand part of the Bill."

The Motion was adopted and long title and Enacting Formula were added to the Bill.

Sri L. Laxmanadas :— Sir, I beg to move :

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1975 (as reported by the Joint Select Committee) be passed."

Mr. Deputy Speaker :— Motion moved :

(Pause)

The question is :

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill) 1975 (as reported by the Joint Select Committee) be passed."

The Motion was adopted and the Bill was passed.

THE ANDHRA PRADESH PANCHAYAT SAMITHIS AND ZILLA PARISHADS AMENDMENT Bill, 1975

[as reported by the joint Select Committee]

11-50 a. m. Sri C. V. K. Rao:—Sir, I beg to move.

"That the Bill as reported by the Joint Select Committee be circulated for the purpose of eliciting public opinion."

Mr. Deputy Speaker :— Motion moved.

(pause)

The question is:

"That the Bill as reported by the Joint Select Committee be circulated for the purpose of eliciting public opinion."

The Motion was negatived.

Mr. Deputy Speaker:—The question is:

That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1975 as reported by the Joint Select (Committee) be taken into consideration."

The motion was adopted,

Clause 2 to 3

Mr. Deputy Speaker:—The question is:

"That Clauses 2 and 3 do stand part of the Bill."

The motion was adopted and clauses 2 and 3 were added to the Bill.

CLAUSE-4.

Sri L. Laxmana Das:—Sir, I beg to move:-

"In the said Bill, in Clause 4, in the proposed new section 5, in sub section (2), for the first proviso, substitute the following proviso:-

"Provided that a member of either House of the State Legislature or of Parliament shall be eligible to be elected as President of the Panchayat Samithi, but he shall cease to hold office unless within fifteen days from the date of election to such office, he ceases to be a member of either House of the State Legislature or of Parliament by resignation or otherwise, and if a President subsequently becomes a Member of either House of the State Legislature or of Parliament he shall cease to hold such office, unless within fifteen days from the date of on which he so becomes such member he ceases to be a member of either House of the State Legislature or of Parliament."

